# DEPARTMENT OF TRAINING & PLACEMENT

**SREE CHAITANYA EDUCATIONAL INSTITUTIONS: KARIMNAGAR**

**VERBAL TRAINING PROGRAM (24th & 25th March,2014)**

**For Final Year Students**

## ఆంగ్ల నైపుణ్యం.. ఉపాధి సులభం

### సాఫ్ట్‌స్కిల్స్ నిపుణులు జోలీజాయ్



పాల్గొన్న విద్యార్థులు

ఎల్.ఎం.డి.: విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించినప్పుడే బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు సొంతమవుతాయని కేరళకు చెందిన సాఫ్ట్‌స్కిల్స్ నిపుణుడు జోలీ జాయ్ పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో ప్లేస్‌మెంట్, శిక్షణ విభాగం అధ్వర్యంలో వర్బల్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్బల్ కమ్యూనికేషన్స్‌పై అవగాహనను పెంపొందించుకోవడంతో పాటు సాఫ్ట్‌స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకే నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానాచార్యుడు ఆర్‌వీఆర్‌కే చలం, టీపీఓ సుధాకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

eenadu
25-03-2014

## శ్రీ చైతన్యలో ఉపాధి నైపుణ్యాలపై శిక్షణ

తిమ్మాపూర్, (టీ మీడియా): తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వర్బల్ క మ్యూనికేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను సోమవారం కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేశ్‌రెడ్డి ప్రారంభించారు. శిక్షణలో కేరళకు చెందిన సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు లిజోజాయ్ విద్యార్థులకు వర్బల్, సాఫ్ట్‌స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ అంశాలలో పట్టు సాధించినప్పుడే ఉద్యోగాలు పొందడం సులభతరమవుతుందని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణలో సాఫ్ట్‌స్కిల్స్, వరల్డ్, కమ్యూనికేషన్, హెచ్ఆర్‌లకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు టీపీవో సుధాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీకె చలం, వివిధ విభాగాలకు చెందిన హెచ్‌వోడీలు కోఆర్డినేటర్స్ శ్రీనివాస్‌రెడ్డి, భూమాచారి, రవి, జియాఉద్దీన్, ఫణిందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ 5 కరీంనగర్

Namaste:
25-03-2014